తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
19 డిసెంబర్ 2025
పేజీలు : 08
Follow :

# వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నా

- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- 38,39 డివిజన్ లలో రూ.2 కోట్ల 68 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు...



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 18 (జనం సాక్షి) : నియోజక వర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యం గా పని చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు. గురువారం వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధి లో గల 38, 39 డివిజన్ లలో రూ. 2 కోట్ల 68 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు నిర్వహించారు.

వార్త మెయిన్ 7లో



# ప్రజలకు అందుబాటులో ఉండాలి

- సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- క్యాంప్ ఆఫీస్ లో కొత్త సర్పంచ్ లకు సన్మానం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ లు ఐక్యంగా పని చేసి, ప్రజల సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు గురువారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.

వార్త మెయిన్ 7లో

# అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 18 (జనం సాక్షి) : అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించడంతో పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని సీపీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలుసు కొని మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.

వార్త 5వ పేజీలో..






# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- ధాన్యం కొనుగోళ్లు, వసతి గృహాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్

మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్18, (జనం సాక్షి): జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఏపీఎంలతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

వార్త మెయిన్ 7లో

# సకాలంలో రైతులకు ఎరువులు

- ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు ప్రతినిధి, డిసెంబర్ 18(జనంసాక్షి) : రైతులకు సకాలంలో ఎరువులు అందుటకు ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల బుకింగ్ యాప్ రైతులకు అందుబాటులోకి రావడం జరిగిందని ఈ యాప్ ద్వారా పట్టా, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఉన్న రైతులు, కౌలు రైతులు, పట్టా లేని రైతులు కూడా ఈ అప్లికేషన్ ద్వారా ఎరువులను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసుకునే సమయంలో రైతులు తమ పట్టా పాస్ బుక్ నెంబర్, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా నెంబర్, పట్టా లేని రైతులు సాగు చేస్తున్న భూమి వివరాలు వారి ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అన్నారు.

వార్త 4వ పేజీలో..



# హెచ్ పివి వ్యాక్సిన్ పై శిక్షణ

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ



**చెన్నారావుపేట, డిసెంబర్ 18(జనం సాక్షి):** హెచ్ పివి వ్యాక్సిన్ పై చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ అవగాహన కల్పించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి, ఐసిడిఎస్ సిబ్బందికి హెచ్ పివి పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14 సంవత్సరాల పైబడి 15 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు హెచ్ పివి వ్యాక్సిన్ త్వరలో ఇవ్వడం జరుగుతుందన్నారు. అట్టివారి వివరాలను సేకరించి అవగాహన కల్పించాలని కోరారు. హెచ్ పివి వ్యాక్సిన్ తీసుకోవడం వలన గర్భముఖ ద్వార క్యాన్సర్ రాకుండా ఉంటదని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల ప్రకారము నేటి నుండి ఈ నెల 31 వరకు ఇంటింటి సర్వే ద్వారా కుష్టి వ్యాధి పై అవగాహన నిర్ధారణ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో నిర్వహిస్తున్నామని ప్రజలు స్వచ్ఛందంగా వారి శరీరంపై ఎలాంటి మచ్చలు ఉన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి చూపించి వైద్యాధికారి ద్వారా నిర్ధారణ చేయించుకొని కుష్టివ్యాధి గనుక ఉన్నట్లయితే దానికి సంబంధించిన చికిత్స తీసుకొని సాధారణ జీవితము గడపవచ్చునని కోరారు. డిప్యూటీ డెమో ఈదురు అనిల్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయముతో పనిచేస్తూ మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారికి అందించవలసిన సేవలు సమన్వయముతో పనిచేసి అందిస్తే వారు ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. గర్భిణీ స్త్రీల పేర్లు నమోదు వారికి అందించవలసిన సేవలు, వ్యాక్సిన్లు సాధారణ ప్రసవాలపై అవగాహన, ముద్రుపాలపై అవగాహన,వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన ,పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించి సమతుల్య ఆహారాన్ని తీసుకునేటట్లు ప్రోత్సహించాలని కోరారు. మాత శిశు మరణాలు లేని జిల్లాగా ఉండేటట్లు కలిసి పనిచేయాలని తెలిపారు. ఆరోగ్య విద్యా బోధకురాలు వసంత మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వరకు తీసుకోవలసిన వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పిస్తూ నిర్దేశించిన పట్టిక ప్రకారం ప్రతి బిడ్డకు ప్రతి గర్భిణీ స్త్రీకి అందేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి భద్రయ్య, సూపర్వైజర్, స్టాఫ్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## హిందూ వాహిని అభిమానమే రాజకీయంలో అరంగేట్రం



**సారంగాపూర్, డిసెంబర్ 18 (జనం సాక్షి)** సారంగాపూర్ మండలంలో జాం గ్రామంలో మొదటి నుండి హిందు వాహిని ఆర్ఎస్ఎస్ అభిమానులు ఉన్నారు. వాటి ప్రభావంతోనే భారతీయ జనతా పార్టీ బలపరచుకొని కార్యకర్తలు ముందుకు వచ్చిన వారిలో కలిపే విలాస్ ఒకరు రాజకీయంలోకి అరంగేట్రం చేసి టీఆర్ఎస్ ప్రభుత్వంలో మొదటగా ఉప సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించారు. 2025 ఎన్నికల్లో బీసీ మహిళ రిజర్వేషన్ రావడంతో బిజెపి పార్టీ నుండి ప్రత్యర్థుల పై కరిపే రవళి విలాస్ విజయం సాధించారు. ఈ విజయానికి కారణం గ్రామంలో హిందూ వాహిని కార్యకర్తలు మద్దతు ఇవ్వడమే అని తెలిపారు.

## ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సు బ్రేకులు ఫెయిల్



**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి):** ఆదిలాబాద్ జిల్లా డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు గురువారం ఘాట్ రోడ్డుపై నుంచి ప్రయాణికులతో కలిసి కిందకు దిగుతున్న ఆర్ టీ సీ బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో బస్సు చేనులోకి దూసుకెళ్లిన ఘటన ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలం పరందోలి గ్రామం ఘాట్ రోడ్డుపై గురువారం చోటు చేసుకుంది. ముప్పై మంది ప్రయాణికులతో కలిసి ఆసిఫాబాద్ జిల్లా నుంచి అదిలాబాద్ వైపు వస్తున్న బస్సు కేరమేరీ మండలం పరందోళి గ్రామం శివారులో ఉన్న ఘాట్ రోడ్డు పైనుంచి వెళ్తున్న క్రమంలో బస్సు బ్రేకులు ఒక్కసారిగా ఫెయిల్ కావడంతో వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ బస్సును చాకచక్యంగా పత్తి చేనులోకి మళ్లించడంతో బస్సు చేనులోకి వెళ్లింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. బస్సు ఒక్క సారిగా చేనులోకి దూసుకరావడంతో పక్క చేనులో ఉన్న వారు భయపడి పోయారు. బస్సులో ఉన్న ముప్పై మంది ప్రయాణీకులు జరిగిన ఈఘటన తలచుకుని తీవ్ర భయాం దోళనకు గురయ్యారు. గాయపడ్డ వారిని చికిత్సనిమిత్తం జిల్లాకేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు.

## హౌజుబుజుర్గు గ్రామ సర్పంచ్‌గా సయ్యద్ మౌలా



**ఆత్మకూరు, డిసెంబర్ 18 (జనం సాక్షి):** ఆత్మకూరు మం దలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో జరిగిన గ్రామ పం చాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సయ్యద్ మౌలా ఘన విజయాన్ని సాధించి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ పదవిని కూడా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంచుకున్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, డిసిసి హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వెంకట్రం రెడ్డి సూచనల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బోడిగే లక్ష్మిని ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు మార్క రజనీకాంత్, మాజీ సర్పంచ్ షేక్ ఇమామ్, ఏఎంసీ డైరెక్టర్ షేక్ నవీర్, నూతన కాంగ్రెస్ వార్డు సభ్యులు షేక్ కమల్, కరీం బీ-బషీర్, షేక్ గోరీబీ-హుస్సేన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామెర రాజు తదితరులు పాల్గొన్నారు. కొత్త సర్పంచ్ సయ్యద్ మౌలా గ్రామ అభివృద్ధి పట్ల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నెడు బీజేపీ బలపరిచిన ఎన్నికైన సర్పంచ్ లకు సన్మానం



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్ 19:(జనం సాక్షి)** నిర్మల్ జిల్లాలో బీజేపీ బలోపేతానికి తోడ్పడిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఆత్మీయ సన్మాన సభను నిర్మల్‌లోని రెడ్డి ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నారు. సభకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచందర్ రావు, బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో పాటు బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు ఇతర రాష్ట్ర స్థాయి నాయకులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించనున్నారు. కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మండల%-%గ్రామ స్థాయి ముఖ్య నాయకులు, బూత్ అధ్యక్షులు తప్పనిసరిగా హాజరుకావాలని పార్టీ నేతలు కోరారు.

## ఎమ్మెల్యేల అరెస్ట్ ని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**పర్వతగిరి:డిసెంబర్ 19: (జనం సాక్షి)** నేషనల్ హెరాల్డ్ పత్రికలో పెట్టుబడుల వ్యవహారంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను కేంద్ర ప్రభుత్వం అక్రమంగా చేర్చిందని నిరసన తెలిపేందుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి,ఎమ్మెల్సీ సారయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆయుబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించేందుకు వెలుతున్న సందర్భంగా వారిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ ప్రజాస్వామ్యాన్ని పక్కదోవ పట్టించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును మోడీ ప్రభుత్వం మారుస్తూ ఇటీవల నిర్ణయం తీసుకోవడం జాతిపితను అవమానించినట్లేనని అన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అలాగే నేషనల్ హెరాల్డ్ కేసులో బిజెపి పార్టీ అధికారంలో వచ్చినప్పటి నుండి ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై అక్రమ కేసులు పెట్టి బిజెపి ప్రభుత్వం వేధిస్తుందని,ఇప్పటికైనా బిజెపి అరాచకాలను, అరాచక పాలనను ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీల అధ్యక్షులు మండల పార్టీ ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో కాంగ్రెస్ నాయకుల అరెస్టు



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 18 (జనం సాక్షి )** :హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో గురువారం హనుమకొండ అంబేద్కర్ కూడలి వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు.నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీ రాజకీయ కక్షతో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ద్వారా వేధింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో, ఆ కేసుల్లో ఢిల్లీ కోర్టు ఈడీ చర్యలను తప్పుబట్టిన అంశాలను ప్రజలకు వివరించేందుకు ఈ ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతిపక్ష గొంతులను అణిచేందుకు బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈడీ చర్యలపై గంభీరమైన ప్రశ్నలు లేవనెత్తాయని తెలిపారు. ర్యాలీ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు, లైబ్రరీ చైర్మన్ అజీజ్, మునిసిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవిందర్, విజయ శ్రీ రాజాలీ, మామిండ్ల రాజు, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, అంకుష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, పులి అనిల్, బిసి సెల్ చైర్మన్ విక్రమ్,గుంటి స్వప్న,సమత,నసీం జా మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించండి

## బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, డిసెంబర్ 18, (జనంసాక్షి)**ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి, నెన్నెల, తాండూర్, కాసిపేట, వేమనపల్లి, బిమిని, కన్నెపల్లి మండలాల నూతన సర్పంచుల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యానికి, గ్రామ స్వయంపాలనకు ఎప్పుడూ పెద్దపీట వేస్తుందన్నారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీల బలోపేతానికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సర్పంచులకు సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాల్సిన బాధ్యత సర్పంచుల దేనని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో గ్రామీణ ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని తెలిపారు. పార్టీ, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ, నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఈసా, కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్, వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ, బిమిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదం లక్ష్మీనారాయణ, కన్నెపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పప్పుల రామాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ నుంచి అంచెలంచెలుగా సర్పంచ్



**బెల్లంపల్లి, డిసెంబర్ 18, (జనంసాక్షి)**సామాన్య ఆటో డ్రైవర్ స్థాయి నుంచి మండల కేంద్రానికి సర్పంచ్ గా ఎన్నికైన ఎండీ ఇబ్రహీం. సామాన్య ఆటో డ్రైవర్ గా జీవితాన్ని ప్రారంభించిన ఇబ్రహీం మొదట వార్డు సభ్యునిగా, అదే సమయంలో ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యాడు. ఉప సర్పంచ్ గా ఉంటూనే 108లో పైలట్ గా చేరినప్పటికి, ప్రజా సేవే ముఖ్యం అని పైలట్ ఉద్యోగానికి రాజీనామా చేసి, నిత్యం ప్రజల్లో ఉంటూ సేవలందించాడు. అనంతరం మహిళా రిజర్వేషన్ రావడంతో ఇబ్రహీం సతీమణి అస్మా సర్పంచ్ గా పోటీ చేసి విజయం సాధించారు. ఇబ్రహీం మండల కో అప్షన్ పదవి చేపట్టారు. అనంతరం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అస్మా సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయినప్పటికి ఇబ్రహీం మరోసారి మండల కో అప్షన్ పదవి చేపట్టారు. ఇబ్రహీం ఒకసారి ఉప సర్పంచ్, రెండుసార్లు మండల కో అప్షన్ పదవి చేపట్టిన అనంతరం తాజాగా ఈనెల 14న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నెన్నెల మండల కేంద్రం సర్పంచ్ గా విజయం సాధించాడు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను దీటుగా ఎదురుకొని విజయం సాధించడం విశేషం. ఆటో డ్రైవర్ స్థాయి నుంచి గ్రామ ప్రథమ పౌరునిగా ఎన్నిక కావడం నేటితరం యువతరానికి ఆదర్శం.

# చిట్యాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గంగాధర రవీందర్



**చిట్యాల, డిసెంబర్ 18( జనం సాక్షి):**చిట్యాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గంగాధర్ రవీందర్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి నియమించారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిట్యాల మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో టౌన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా చేసిన కార్యకలాపాలకు అతనిని తొలగించి, నూతన టౌన్ అధ్యక్షులు గా గంగాధర్ రవీందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన టౌన్ అధ్యక్షుడిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్,కొక్కుల సదానందం, రమేష్, క్యాతం మార్కండేయ, బుర్ర తిరుపతి,మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్, ఆరెపల్లి నరసింహారాములు, అల్లం రాజు,బుర్ర రాజ్కుమార్, ఏకు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

## ఎంసిపిఐయూ డిమాండ్



**బెల్లంపల్లి, డిసెంబర్ 18, (జనం సాక్షి)**బెల్లంపల్లి పట్టణంలో మొదలు పెట్టిన రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం ఎంసిపిఐయూ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో కాంటా నుండి మొదలుకొని ఏరియా ఆసుపత్రి వరకు కొనసాగిస్తున్న రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రోడ్ల పనులు పూర్తికాక బస్సులు బైపాస్ నుండి వెళ్లడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బెల్లంపల్లి కాంటా ఏరియా నుంచి ఏరియా ఆసుపత్రి వరకు దుమ్ము దూళితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, ప్రజలు పడుతున్న అవస్థలను దృష్టిలో పెట్టుకొని వెంటనే మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని రోడ్డు పనులు వేగవంతంగా అయ్యేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, మండల కార్యదర్శి ఆరెపల్లి వంశీ, తదితరులు పాల్గొన్నారు

# రామప్ప దేవాలయంను సందర్శించిన సెంట్రల్ రైల్వే కమీషనర్



**ములుగు/వెంకటాపూర్,డిసెంబర్ 18(జనం సాక్షి):**వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని గురువారం సెంట్రల్ రైల్వే సీనియర్ కమీషనర్ (ఆర్పిఎఫ్) సిహెచ్ చిత్రేష్ జోషి సందర్శించారు.ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమా శంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి శేష వస్త్రాలు బహుకరించారు.ఆలయ చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు.వారి వెంట ఎస్సై చల్ల రాజు,టూరిస్ట్ పోలీసులు,పోలీస్ పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# సింగరేణి డిస్పెన్సరీలో వెల్ బేబీ షో కార్యక్రమం



**నస్పూర్(జనంసాక్షి):** ఏరియాలోని నస్పూర్ సింగరేణి డిస్పెన్సరీలో డివై సిఎంఓ డాక్టర్ పి.రమేష్ బాబు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్,సేవా అధ్యక్షురాలు ఉమరాణి శ్రీనివాస్ పాల్గొనగా వెల్ బేబీ షో కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,చిన్నారుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం,తల్లిదండ్రులకు శిశు సంరక్షణపై సూచనలు ఇవ్వడం లక్ష్యంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, వెల్ బేబీ షోలో పాల్గొన్న ప్రతి చిన్నారి భవిష్యత్తు విలువైనదని, చిన్నప్పటి నుండే ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకోవడం ఎంతో అవసరమని,మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి ఆటలు, వ్యాయామం,చదువుపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల ఆహారపు అలవాట్లు,టీకాలు,ఆరోగ్య పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.పోటీల్లో ప్రతిభ చూపిన విజేతలకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,సీనియర్ పిఓ ఎస్.సురేందర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి మురళీధర్ రావు,డాక్టర్ మనీషా,పిట్ కార్యదర్శి విజయలక్ష్మి,హాస్పటల్ సిబ్బంది,ఉద్యోగులు పాల్గొన్నారు.

# వైభవంగా వేటోత్సవము

## వేటలాటలాడిన అయ్యప్ప స్వాములు

**ఖానాపూర్ డిసెంబర్ 18 (జనం సాక్షి)**అంగరంగ వైభవంగా శ్రీ వేట శాస్త స్వామి వారి వేటోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఉదయం శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఉత్సవ విగ్రహాలకు షోడశోపచార పూజలు చేసిన అనంతరం ఉత్సవ విగ్రహాలతో అయ్యప్ప మాలదారులు వనయాత్ర ప్రారంభించారు. శ్రీ జంగల్ హనుమాన్ శివ సాయి ఆలయం ప్రక్కన అటవీ మార్గం గుండా అర్బన్ పార్క్ మీదుగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వరకు అయ్యప్ప స్వామి ప్రతిమను ప్రత్యేక పల్లకిలో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అటవీ ప్రాంతంలో శ్రీ అయ్యప్ప స్వామి మాలదారులు ప్రత్యేక పూజలు భజనలు చేస్తూ పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో అయ్యప్ప నామస్మరణ మారు మ్రోగుతోంది. ఈ క్రమంలో అయ్యప్ప మాలదారులు ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహిస్తూ భక్తి మార్గంలో ఆరవశ్యం పొందుతున్నారు. భాజా భజంత్రీలతో భక్తి మార్గంలో అయ్యప్ప నామస్మరణతో అటవీ ప్రాంతంలో ప్రత్యేక వస్త్రములతో అయ్యప్ప మాలదారులు రంగులు చల్లుకుంటూ స్వామి శరణు ఘోషతో అటవీ ప్రాంతాన్ని మారుమ్రోగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గురుస్వాములు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తాడి చెట్టు పైనుండి జారిపడి తీవ్ర గాయాలు



**చిట్యాల, డిసెంబర్ 18( జనం సాక్షి):** మండలంలోని నవాపేట గ్రామానికి చెందిన అనగాని రమేష్ గౌడ్ తాడిచెట్టు పై నుండి బుధవారం సాయంత్రం జారిపడి తీవ్ర గాయాలయ్యాయి. రమేష్ తండ్రి తన చిన్న వయసులోనే చనిపోవడంతో తన తల్లి కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంది. రమేష్ పెద్దయ్యాక వృత్తినే జీవనోపాధిగా నమ్ముకుని, తన తల్లిని, భార్యా పిల్లలను పోషించుకుంటున్నాడు. ఇప్పుడు తీవ్ర గాయాలు కావడంతో తన కుటుంబం రోడ్డున పడే పరిస్థితి నెలకొన్నదని, ప్రభుత్వం వెంటనే స్పందించి రమేష్ కు మెరుగైన వైద్య సేవలు అందించి, ఆర్థిక సాయం అందించవలసిందిగా రమేష్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.

## సీనియర్ జర్నలిస్ట్ రవీందర్‌కు పరామర్శ



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్18(,జనంసాక్షి)**నిర్మల్ జిల్లా ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రవీందర్ ఆరోగ్య పరిస్థితిని డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ శనివారం పరామర్శించారు. ఇటీవల మోకాలి శస్త్రచికిత్స చేయించుకున్న రవీందర్‌ను ఆయన నివాసంలో కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుగా రవీందర్ సేవలు ప్రశంసనీయమని పేర్కొని, త్వరగా కోలుకుని విధుల్లో చేరాలని ఆకాంక్షించారు. పరామర్శలో కాంగ్రెస్ నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వరరెడ్డి, అంజుమాన్ ఆలీ,ఎంబడి రాజేశ్వర్ నాందేడపు చిన్ను, టీయూడబ్ల్యూజే నాయకులు భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**నేరడిగొండ డిసెంబర్18(జనంసాక్షి):**పల్లె పోరులో హస్తం హవా ఉందని,గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీటోన్ సాధ్యమని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో ఆడే గజేందర్ ను మూడోవిడత సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన గుత్పాల నూతన గ్రామ సర్పంచ్ పెందుర్ లక్ష్మి బాయి భీమ్రావు ఉప సర్పంచ్ లింగపల్లి రమా సురేష్ లు కలిశారు.వారిని శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీతోనే పల్లె ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండ్ కిష్టయ్య హనుమంతు లక్ష్మన్న విజయలక్ష్మి భాయ్ పోశెట్టి రజిత కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## నూతన సర్పంచ్,ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం

### జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి



**గూడూరు,డిసెంబర్ 17 ( జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి అన్నారు.గురువారం గూడూరు మండలంలోని వివిధ గ్రామాలలో గెలిచిన నూతన సర్పంచులకు,ఉప సర్పంచ్ లకు,శాలువాలతో జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి ఘనంగా సత్కరించారు.అనంతరం ఓటమిపాలైన అభ్యర్థులకు ధైర్యం నింపి అండగా ఉంటామని భరోసాను కల్పించారు.ఈసందర్బంగా రమేష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు ప్రజలు పెద్దపీట వేశారని,ప్రజలు ప్రభుత్వంతోనే ఉండి మండలంలోని ఎక్కువ శాతం అభ్యర్థులను గెలిపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు ,నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి,జిల్లా నాయకులు కోమండ్ల రమణారెడ్డి,జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి రసూల్,బ్లాక్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, మండల నాయకులు బోయినపల్లి సతీష్,ఓర్సుకట్ల నరేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ ఎన్నికల్లో పనిచేయని డబ్బు ప్రభావం

**బెల్లంపల్లి, డిసెంబర్ 18, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో డబ్బులు ఎలాంటి ప్రభావం చూపలేదని ఫలితాలను చూస్తేనే అర్థం అవుతుంది. ఒకవేళ డబ్బుల ప్రభావం కనబడితే ఇప్పుడు గెలుపొందిన అభ్యర్థులు విజయం సాధించే వారు కాదు. పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యంగా అభ్యర్థి గుణగణాలు, సర్పంచ్ పదవికి అర్హుడా కాదా, ప్రజలకు న్యాయం చేస్తాడా లేదా అనే విషయాల్ని పరిగణలోకి తీసుకొని గెలిపించినట్లు స్పష్టంగా తెలుస్తుంది. డబ్బులు పంచిన అభ్యర్థులందరి వద్ద డబ్బులు తీసుకొన్న ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థికి ఓటేసి గెలిపించడం గమనార్హం. ఒకవేళ ఎవరైతే ఎక్కువ ఖర్చు పెట్టారో వారే గెలిచినట్లయితే ఇప్పుడు గెలిచిన వారికి కనీసం డిపాజిట్ కూడా దక్కని పరిస్థితి ఏర్పడేది. డబ్బులు ఎక్కువ ఖర్చు పెట్టిన అభ్యర్థులు ఓడిపోయి, తక్కువ డబ్బులు పెట్టిన అభ్యర్థులు గెలవడంతో, మా దగ్గర డబ్బులున్నాయి. ఎన్నైనా ఖర్చు చేస్తాం ఎన్నికల్లో గెలిచి తీరుతాం అని అనుకునే వారికి ఈపంచాయతీ ఎన్నికలు చెంప పెట్టులా మారాయి. ఎన్నికల్లో డబ్బు మాత్రమే కాదు, మంచి నడవడిక కూడా ముఖ్యమే అని పంచాయతీ ఎన్నికల ఫలితాలు గుణపాఠం నేర్పాయి.

# సకాలంలో రైతులకు ఎరువులు

- ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 18(జనంసాక్షి).** రైతులకు సకాలంలో ఎరువులు అందుటకు ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల బుకింగ్ యాప్ రైతులకు అందుబాటులోకి రావడం జరిగిందని ఈ యాప్ ద్వారా పట్టా, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఉన్న రైతులు, కౌలు రైతులు, పట్టా లేని రైతులు కూడా ఈ అప్లికేషన్ ద్వారా ఎరువులను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.

బుకింగ్ చేసుకునే సమయంలో రైతులు తమ పట్టా పాస్ బుక్ నెంబర్, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా నెంబర్, పట్టా లేని రైతులు సాగు చేస్తున్న భూమి వివరాలు వారి ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అన్నారు.యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులు ఆర్డర్ కన్ఫర్మేషన్ అవ్వగానే సమీప ఫెర్టిలైజర్ దుకాణం అలోకేషన్ అవుతుందని రైతులు వెంటనే మరుసటి రోజు సంబంధిత ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా ఎరువులు తీసుకోవచ్చని తెలిపారు.సాగు చేసే ఎకరాల ఆధారంగా పలు విడుదలలో యూరియా బస్తాలను రైతులు తీసుకోవాలని , ఎకరం విస్తీర్ణం సాగు చేసే రైతు ఒకే వాయిదాలో, ఒక ఎకరం నుంచి ఐదు ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు రెండు వాయిదాలలో, ఐదు నుంచి 20 ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు నాలుగు వాయిదాలలో ఎరువు బస్తాలను తీసుకోవచ్చని, ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలన్నారు.ఈ మొబైల్ అప్లికేషన్ పై స్థానికంగా ఉండే మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఏఈఓలకు అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని సహకార సంఘాలకు, డీఎస్డిఎస్ సభ్యులు అండ్ ఆల్ ఫెర్టిలైజర్ షాప్ కీపర్స్ కి కూడా అవగాహన కల్పించడం జరిగింది ఆయన పేర్కొన్నారు.ఇతర సమాచారం కోసం రైతులు సమీప మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ కార్యాలయాల్లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## తపాల శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోండి




**కాటారం డిసెంబర్ 18( జనం సాక్షి ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని గుండ్రత్ పల్లి యందు చనిపోయిన గోపు లక్ష్మయ్య మంతెన శకుంతల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున చెక్కును అందజేయడం జరిగింది . వీరు గుండ్రాత్ పల్లి పోస్ట్ ఆఫీస్ నందు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం క్రింద 436 చొప్పున కట్టినందుకు వీరు అనారోగ్యంతో చనిపోయిన కేంద్ర ప్రభుత్వం స్కీం కింద రెండు లక్షల చెక్కును అందజేయడం జరిగింది. సంవత్సరానికి ఈ స్కీము వర్తిస్తుంది. భారత దేశంలో ఈ తపాల శాఖలోనైనా ఈ పథకాన్ని ఉపయోగించుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా ప్రీమియం చెల్లించలేని వ్యక్తులు కనీసం ఈ డబ్బులు కడితే అనారోగ్యంతో చనిపోయిన యాక్సిడెంట్ అయిన కూడా ఈ స్కీమ్ వర్తిస్తుంది. గ్రామీణ ప్రాంతవాసులు కచ్చితంగా ఈ స్కీము వినియోగించుకొని కుటుంబానికి ధీమాగా ఉండాలని పెద్దపల్లి పోస్టల్ బ్యాంకు మేనేజర్ తృప్తి రాజేష్ వివరించారు. ఈ ప్రాంత వాసులకి ఈ స్కీం పట్ల అవగాహన కలిగించాలని పోస్టల్ సిబ్బందికి సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్రాజ్పల్లి బ్రాంచ్ పోస్టు మాస్టర్ శేషు , అన్నారం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**పరకాల, డిసెంబర్ 18 (జనం సాక్షి):**పరకాల పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున స్వర్ణకార భవనం లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని డాక్టర్ సిరంగి సంతోష్ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ దినేష్, గైనకాలజిస్ట్ ఎం. రాధిక ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం సీనియర్ నాయకులు కొలను నరసింహమూర్తి, గుగ్గిళ్ళ రాజు, తోగిటి శంకరాచారి, కందుకూరి వేణుగోపాల మూర్తి, వంగాల కోటేశ్వర్, బెజ్జంకి పూర్ణ చారి, ఎద్దులాపురం కార్తీక్, పొడి శెట్టి రామన్న, తంగళ్ళపల్లి రామ్ బ్రహ్మం, దేవేందర్, జమకం రమేష్, కందుకూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీని కలిసిన సర్పంచ్ లు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**శాసన మండలి ప్రతిపక్షనేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిని గురువారం కొత్త సర్పంచ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. భూపాలపల్లి నియోజకవర్గంలోనిపలు గ్రామాలకు చెందిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఆయా గ్రామాల సీనియర్ నాయకులు శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## మాజీ స్పీకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సర్పంచ్ వార్డు సభ్యులు



**చిట్యాల, డిసెంబర్ 18( జనం సాక్షి ):** మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జన్నె సురేష్, వార్డు సభ్యులు గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని క్యాంప్ ఆఫీసులో తెలంగాణ తొలి సభాపతి, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో నూతనంగా గెలిచిన సర్పంచి వార్డు సభ్యులకు మధుసూదన చారి శాలువలు కప్పి సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు సంపూర్ణంగా ఉంటాయని ఆయన నాయకులకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ నల్ల అశోక్ వార్డు మెంబర్లు దాసారపు సురేష్, కొర్రి సుమత, నల్ల పద్మ .గద్దల మౌనిక జన్నె రమేష్ నాయకులు,కార్యకర్తలు కానుగుల కొమురయ్య చేరాల సదానందం, యండి శంషుద్దీన్, చక్రపాణి, బిక్షపతి. నల్ల నవీన్, జనార్ధన్, ఓదెలు, సాగర్. సతీష్, కంచర్ల కుమారస్వామి, డబ్బాల జగదీష్ , జోగు బాను, కంచు రాకేష్, జన్నె అన్వేష్, అల్లి పాషా, చిలుకల కుమార్, ఇజ్జిగిరి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిధులను తగ్గించడం అమానుషం

శ్రీరాంపూర్(జనంసాక్షి): సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు కలిసి అత్యంత వైభవంగా నిర్వహించుకునే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిధులను యాజమాన్యం 25 శాతానికి తగ్గించి కేటాయించడాన్ని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసిగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యం శ్రీరాంపూర్ డివిజన్లో 3,30,000 వేల రూపాయలు నిధులను విడుదల చేసేదని దీనితో యాజమాన్యం సింగరేణి కార్మికుల కుటుంబాలకు ముగ్గుల పోటీలు, ఆటలు,కార్మికుల పిల్లలకు వెల్ బేబీ షోలు నిర్వహించి పండుగ వాతావరణం సృష్టించి వారికి బహుమతులు ప్రధానం చేసేవారని కానీ దీనికి విరుద్ధంగా యాజమాన్యం ఇటీవలే శ్రీరాంపూర్ డివిజన్ కి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కేవలం 60 వేల రూపాయలను మంజూరు చేయాలని నిర్ణయించడం విడ్డూరంగా ఉందన్నారు.సింగరేణి సంస్థ యొక్క వేలకోట్ల రూపాయలను సంబంధంలేని ఇతర జిల్లాలకు కేటాయిస్తున్నారని,ఆవిర్భావ దినోత్సవాలకు నిధులను తగ్గించడం సరికాదన్నారు.వెంటనే యాజమాన్యం గతంలో విడుదల చేసిన నిధుల కంటే అదనంగా నిధులను మంజూరు చేసి సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఆనందోత్సవాల మధ్య వేడుకలు జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## రోడ్డు భద్రతపై అవగాహన



హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 18 (జనం సాక్షి) :గురువారం రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా చర్యలపై పోస్టర్ ప్రదర్శనతో పాటు రోడ్డు భద్రతా ఎక్స్‌పోను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రదర్శనలను వివరిస్తూ, రోడ్డు భద్రతపై అవగాహనతో పాటు బాధ్యతాయుతమైన దృక్పథాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమాన్ని ఆంగ్ల విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్లు, ఎన్సిసి మరియు లిటరరీ క్లబ్ల సహకారంతో నిర్వహించడం జరిగింది. ఇది సమన్వయం, సామాజిక బాధ్యత పట్ల కళాశాల నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి మా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థుల సృజనాత్మకతను, నిబద్ధతను, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు చేసిన ప్రయత్నాలను హృదయపూర్వకంగా అభినందించారు.ఈ కార్యక్రమం ఘన విజయం సాధించడానికి సహకరించిన అన్ని అధ్యాపకులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రత్యేకంగా విద్యార్థులకు ప్రోత్సాహం, ఆశీర్వాదాలు అందించిన ప్రిన్సిపాల్ సర్ కి మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## పుష్కర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి , డిసెంబర్ 18, (జనంసాక్షి)2027లో గోదావరి, 2028లో వచ్చే కృష్ణా పుష్కరాలను పురస్కరించుకొని నది తీర ప్రాంతాలలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర దేవాదాయ శాఖ, ఎర్నెస్ట్ %&% యంగ్ సంస్థ ప్రతినిధులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నవీన్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర అధికారులు పలు సూచనలు చేశారని, ఏర్పాట్లు, సమన్వయ చర్యలపై సమీక్షించారని తెలిపారు. గోదావరి పుష్కరాలు%-%2027, కృష్ణా పుష్కరాలు%-%2028 లను సురక్షితంగా, సవ్యంగా, భక్తులకు అనుకూలంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పుష్కరాల ప్రణాళిక, సమన్వయం, అమలు బాధ్యతలను ఎర్నెస్ట్ %&% యంగ్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖకు అవసరమైన సమగ్ర వివరాలను అందిస్తామని, పుష్కర ఘాట్లపై క్షేత్ర స్థాయి పరిశీలనలు ఇప్పటికే నిర్వహించామని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ను జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 11 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లు ఉన్నాయని, భక్తుల సందర్శన సంఖ్య ఆధారంగా ఈ ఘాట్లను 3 టియర్స్‌గా విభజించడం జరిగిందని తెలిపారు. ఆయా ఘాట్ల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనను పుణ్యక్షేత్రాల అభివృద్ధి, ఆలయాల పునరుద్ధరణ, స్నానఘాట్ల అభివృద్ధి, రహదా రులు, త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలి పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా అభివృద్ధి పనులకు మంత్రి సురేఖ శంకుస్థాపన



వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 18 (జనం సాక్షి)వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 39 వ డివిజన్ ఖిల్లా వరంగల్ ప్రాంతం లో బల్దియా సాధారణ నిధులు రూ.100 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న ఈద్గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్పాయి, ఈద్గా బాధ్యులు ఏం ఏ జబ్బార్ , చాంద్ పాషా అల్లాడ్దీన్ సంసారి, మీర్జా హస్సేన్ అలీ, ముఖా బీరు, యాకూబ్, అష్రఫ్, సాదిక్, సలీం, మహబూబ్ జానీ, షర్ఫుద్దీన్, రబ్బాని, ఇబ్రహీం జాకీర్ తో పాటు స్థానిక, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన సర్పంచ్లను అభినందించిన బోథ్ ఎమ్మెల్యే



నెరడిగొండ.డిసెంబర్18(జనంసాక్షి):మండలంలో మూడో విడత స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన వాగ్దరి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ జాధవ్ విజయకుమార్ సావుర్ గాం సర్పంచ్ జాధవ్ కల్యాణి మహేందర్,తేజాపూర్ గ్రామ సర్పంచ్ సింగరి వసుంధర నవీన్ లతోపాటు ఉప సర్పంచ్లు గురువారం రోజున బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాధవ్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవగా వారికి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ పలు గ్రామాల నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కేవీకే ఆధ్వర్యంలో కాటన్ షెడ్డర్ మీద రైతులకు అవగాహన



బెల్లంపల్లి, డిసెంబర్ 18, (జనంసాక్షి)వ్యవసాయంలో వస్తున్న టువంటి ఆధునిక పద్ధతులను, యంత్ర పరికరాలను వినియోగాన్ని అనుసరించి లాభాల బాట పట్టాలని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేతలు రైతులను సూచించారు. జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద భారత ప్రత్తి పరిశోధన స్థానం నాగపూర్ ఆధ్వర్యంలో చేపట్టిన అధిక సాంద్రత ప్రత్తి సాగు ప్రాజెక్ట్ లో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి మండల కేంద్రంలో అధిక సాంద్రత ప్రత్తి సాగుపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిఁచారు. ఈసందర్భంగా కేవికే శాస్త్రవేతల సాద్వి మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగు విధానం యాజమాన్య పద్ధతులు, పాటించవలసిన మెలకువలు గురించి వివరించారు. తదనంతరం పత్తిలో వచ్చిన నూతన యంత్రం కాటన్ షెడ్డర్ గురించి రైతులకు అవగాహన కల్పించి ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. వ్యవసాయంలో వస్తున్న నూతన పద్ధతులను పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత సాద్వి, రైతులు పాల్గొన్నారు.

## అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 18 (జనం సాక్షి) అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించడంతో పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని సీపీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత వరంగల్ పోలీస్ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేసి... శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డీసీపీ నుంచి మొదలుకొని హోంగార్డ్ స్థాయి వరకు అందరూ ఎన్నికలు ప్రకటన తేది నాటి నుండి ప్రణాళిక ప్రకారం పనిచేయడంతో పాటు పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బందోబస్త్ నిర్వహించి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయడంలో కీలకంగా నిలిచిన పోలీస్ కమిషనర్ అధికారులు, పోలీస్ సిబ్బందిని అభినందనలు తెలియజేసారు.

## స్వతంత్ర వార్డ్ మెంబర్గా విజయం



డిసెంబర్18(జనంసాక్షి):సారంగాపూర్ మండలకేంద్రంలో రెండో విడత ఎన్నికల్లో 10 వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పిల్లి సంతోష్ బరిలో దిగి ప్రత్యర్థి అభ్యర్థిపై 52 ఓట్లతో ఘన విజయం సాధించారు. విజయం వరించిన తర్వాత ఉప సర్పంచ్ కు కీలకంగా బిజెపి మద్దతు ఇచ్చి పార్టీ విలువను కాపాడారు.

జనంసాక్షి

# గుండె పోటుతో వెంకటాపురం ఎంపిడివో మృతి



**నూగూర్ వెంకటాపురం డిసెంబర్ 18(జనం సాక్షి ):–** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో గుండె పోటుతో మండల ఎంపిడివో మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వెంకటాపురం మండలంలోమండల అభివృద్ధి అధికారి గా విధులు నిర్వహిస్తున్న గొట్టం రాజేంద్ర ప్రసాద్, మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నకలను సజావుగా నిర్వహించడం లో కీలక పాత్ర పోషించాడు. బుధవారం సాయంత్రంమండల అబి వృద్ధి కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆకస్మాత్తుగా అశ్వస్థకు గురి కావడం తో.. వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ తరలిస్తున్న క్రమంలో మార్గం మధ్యలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల వివిధ ప్రభుత్వఅధికారులు, నూతనంగా గెలుపొందిన పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృత దేహాన్ని తన స్వగృహానికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల దిశ మెడల్ స్కూల్ లను సందర్శించిన జిసిడిఓ మెస్రం ఛాయ



**నెరడిగొండ డిసెంబర్18(జనంసాక్షి):**మండలంలోని కుంటాల ఆశ్రమ పాఠశాల,మోడల్ స్కూల్ లను జిసిడీఓ మెస్రం ఛాయా సందర్శించారు.పదవ తరగతి విద్యార్థులతో సమావేశమై వార్షిక పరీక్షల కోసం ఇప్పటి నుంచే కష్టపడి చదవాలి అందరూ మంచి మార్కులతో 100 శాతం పాస్ కావాలి,పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

19 -12-2025 నాడు జిల్లా స్థాయిలో నిర్వహించనున్న " జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన"లో పాఠశాల నుంచి ఎంపిక అయిన టి ఎల్ఎం స్మార్ట్ ఇరిగేషన్ సిస్టంను పరిశీలించారు,వి చిట్ట 9వ తరగతి విద్యార్థిని కి ప్రధానోపాధ్యాయునీ, సంబంధిత ఉపాధ్యాయు లకు అభినందించారు. "అటోమెటెడ్ స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్ "అనేది వ్యవసాయంలో ఆధునిక సాంకేతికను ఉపయోగించి రూపొందించిన ఒక నీటి పారుదల వ్యవస్థ,నీటి పారుదల ప్రక్రియను ఆటోమేట్ చేయడం ద్వారా మానవ ప్రమేయం,శ్రమను తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబా రావు ప్రధానోపాధ్యాయులు గైడ్ టీచర్స్ శశికాంత్ పవన్ ఉన్నారు.అనంతరం సిక్ రూమ్ ను పరిచీలించి విద్యార్థుల ఆరోగ్య రికార్డ్ లను పరిశీలించారు.అలాగే దిశ మెడల్ స్కూల్ నీ సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బిఆర్ యస్ నాయకులు



**పర్వతగిరి:డిసెంబర్ 18 :** నిన్న రాత్రి పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన జోగు ముత్తమ్మ (65)అకాలమరణం చెందగా పర్వతగిరి మండల బిఆర్ యస్ నాయకులు జిల్లా మాజీ రైతు సమన్వయ సమతి సభ్యులు సోమేశ్వరరావు గారు మరియు మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు గారి ఆధ్వర్యంలో వారికి కుమారుడు స్వామిని పరమార్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తుంగ రాజు,పిసర వెంకటస్వామి, బోట్ల శ్రీకాంత్, నాగుల విరస్వామీ, తిరుపతి, మల్లేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్ర నేతలపై పెట్టిన కేసులకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆందోళన

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 19 (జనంసాక్షి):**వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై పెట్టిన కేసులకు నిరసనగా గురువారం జిల్లాలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు నేషనల్ హెరాల్డ్ పెట్టుబడుల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులపై కక్షపూరితంగా వ్యవహరించి కేసులు పెట్టిందని వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ లపై వెంటనే పెట్టిన కేసులను ఉపసంహరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ నగర సమీపంలోని బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించి భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ క్రమంలో నర్సంపేట బీజేపీ నాయకుడు, జిల్లా బీజేపీ కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి అక్కడికి చేరుకోవడంతో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య ఆందోళనలు ఒకవైపు నిర్వహిస్తుండగా బిజెపి కార్యకర్తల వాగ్వాదం చోటుచేసు కుంది.పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారి, ఇరు వర్గాల కార్యకర్తలు



కర్రలతో పరస్పరం దాడి చేసుకున్నారు. తీవ్ర పోలీసు బందోబస్తు మధ్య పోలీస్ అధికారులు పరిస్థితిని చక్కదిద్దడానికి తీవ్రంగా ప్రయత్నం చేశారు ఎట్టకేలకు బిజెపి కార్యకర్తలు శాంతింప చేసి పరిస్థితిని చక్కదిద్దారు. ఈ ఆందోళనతో బీజేపీ జిల్లా కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్తత నెలకొనగా, పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టి ప్రశాంత వాతావరణ నెలకొల్ప డానికి పోలీసు అధికారులు ప్రయత్నం చేశారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి,డిసెంబర్ 18(జనంసాక్షి):**రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి జహంగీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హనుమకొండలోని గార్డియన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్చి లో చికిత్స పొందుతుండగా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆయనను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించిన కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండా కృష్ణా రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్,మండల ఎస్సీ సేల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్,మండల ముఖ్య నాయకుడు లకవత్ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 18(జనంసాక్షి):** ఆర్కేపీ ఏరియా హాస్పిటల్‌ను సీఎంఓ కిరణ్ రాజ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈఏరియా సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి, పేషెంట్లతో నేరుగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి స్టోర్, మెడిసిన్స్ నిల్వలు తదితర అంశాలను పరిశీలించారు.తనిఖీ సమయంలో డాక్టర్లతో సమావేశమై, పేషెంట్లకు అందిస్తున్న చికిత్సలు, సౌకర్యాలపై చర్చించారు. పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి నిర్వహణ పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, వార్డ్ అసిస్టెంట్లు మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ (అడ్మిన్) మధు కుమార్ ను సీఎంఓ అభినందించారు.సింగరేణి యాజమాన్యం ఆసుపత్రుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఏరియా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాస్లొన్నారు.



# సర్పంచ్ హసీనా భానో అక్బర్ ఖాన్ ఉపసర్పంచ్ శ్రీజకు సన్మానం



**మహదేవపూర్ డిసెంబర్ 18 (జనంసాక్షి)** మహదేవపూర్ ఉప సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన తుంగల శ్రీజను. సర్పంచ్ హసీనా భానో తో పాటువార్డు సభ్యులు కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పూలమాలవేసి శాలువాతో సన్మానించారు . అనంతరం సర్పంచ్ హసీనా బానో కు ఉపసర్పంచ్ శ్రీజ వార్డు సభ్యులు కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వార్డు సభ్యులు. అస్రార్ ఖురేష్. గడ్డం స్వామి. పూసలహరీష్. ఫోటు శైలజ.ఎండి నయీముద్దీన్. పడాల మొగిలి. శేఖర్. భోగ సమ్మయ్య. రాములు. ఉన్నారు.

# ఆర్థిక సాయం అందించిన బానోత్ సురేందర్



**పెద్దవంగర డిసెంబర్ 18(జనం సాక్షి )** తెలంగాణ రాష్ట్రం స్థానిక సంస్థల రెండో విడత ఎన్నికలకు తన సగ్రామానికి ఓటు వేసి తిరిగి హైదరాబాద్ కు వెళ్లే క్రమంలో పోచారం గ్రామానికి చెందిన కూకట్ల పవన్ తండ్రి వెంకన్న కు వలిగొండ వద్ద బైక్ యాక్సిడెంట్ కావడంతో కాలు చెయ్యి ఫ్రాక్చర్ కావడంతో హైదరాబాదులో శ్రీ హెల్త్ కేర్ హాస్పిటల్ బోడుప్పల్ లో చికిత్స పొందుతున్నారు వారిని హాస్పిటల్లో పరామర్శించి వారికి పదివేల రూ. వారి కుటుంబ సభ్యులకు బానోతు సురేందర్, ఆర్థిక సాయం అందించారు.వారి యాకన్న,శ్రీను తదితరులు ఉన్నారు..

# కాంగ్రెస్ నుండి నలుగురు సస్పెన్షన్

చెన్నారావుపేట, డిసెంబర్ 18 (జనం సాక్షి): కాంగ్రెస్ పార్టీ నుండి నలుగురిని సస్పెన్షన్ చేసినట్లు ఖాదర్ పేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గూడ మహేందర్ గురువారం తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన కూస సుదర్శన్, కూస కుమారస్వామి, కూస రాజయ్య, కూస రాజశేఖర్ లు నలుగురు కలిసి స్థానిక సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ గ్రామ కమిటీ నిర్ణయం మేరకు నలుగురిని సస్పెన్షన్ చేసినట్లు తెలిపారు. ఇప్పటినుండి కాంగ్రెస్ పార్టీకి వీరికి ఎలాంటి సంబంధం లేదని సూచించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు కూస సాయిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంతల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఉపసర్పంచ్‌ల ఎన్నిక

● తిమ్మరాయిని పహాడ్, లింగగిరి, కోనాపురం గ్రామాల్లో ఉపసర్పంచ్ ఎన్నికలు వాయిదా...

**చెన్నారావుపేట, డిసెంబర్ 18(జనం సాక్షి):** చెన్నారావుపేట మండలంలోని 26 గ్రామాలలో ఉపసర్పంచ్ లను ఎన్నుకున్నారు. లింగగిరి, కోనాపురం, తిమ్మరాయిని పహాడ్ మూడు గ్రామాలలో ఉప సర్పంచ్ ఎన్నికలు వాయిదా పడ్డాయి. మండలంలోని 30 గ్రామాలకు అమృతండా ఉప సర్పంచ్ గా బోడ సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన గ్రామాలలో గెలుపొందిన వార్డు సభ్యులు ఉప సర్పంచ్ లను ఎన్నుకున్నారు. చెన్నారావుపేట ఉపసర్పంచ్ గా దొంతి శ్రీనివాస్, అక్కల్ చెడ ఉపసర్పంచ్ గా కక్కెర్ల రజిత, ఖాదర్ పేట ఉప సర్పంచ్ గా చాపల మధు, కందిగడ్డ తండా ఉప సర్పంచ్ గా పాడ్య నీల, ధర్మ తండా ఉపసర్పంచ్ గా బాదావత్ బిక్షపతి, పాపయ్యపేట ఉప సర్పంచ్ గా లింగాల సారంగం, భోజేర్వు ఉపసర్పంచ్ గా పెద్ద బోయిన ఎల్లయ్య, బోడ మాణిక్యం తండా ఉప సర్పంచ్ గా భూక్య సునీత, చెరువు కొమ్ము తండా ఉప



సర్పంచ్ గా కొర్ర మోహన్, 16 చింతల తండా ఉపసర్పంచ్ గా బానోతు రమేష్, అమీనాబాద్ ఉపసర్పంచ్ గా బండి హరీష్, బాపునగర్ ఉపసర్పంచ్ గా జాటోత్ ఈరమ్మ, పత్తి నాయక్ తండ ఉపసర్పంచ్ గా బానోతు సక్రు, లింగాపురం ఉప సర్పంచ్ గా అవంతి బోపతి, జల్లి ఉప సర్పంచ్ గా మెరుగు బాబు, జీడిగడ్డ తండా ఉపసర్పంచ్ గా భూక్య హరీష్, గొల్లపల్లె ఉపసర్పంచ్ గా బానోతు సురేష్, జోజిపేట నారాయణ తండా ఉపసర్పంచ్ గా నాగోతు ఆరోగ్య స్వామి, కాల్ నాయక్ తండ ఉప సర్పంచ్ గా లావుడియా స్వామి, ఎల్లయ్యగూడెం ఉపసర్పంచ్ గా పానుగంటి కొమురయ్య, ఉప్పరపల్లి ఉపసర్పంచ్ గా మంతుర్తి అన్వేష్, తోపనగడ్డ తండా ఉపసర్పంచ్ గా బాధావత్ భీమ్లా, సూర్యాపేట తండా ఉపసర్పంచ్ గా ధారావత్ కవిత, శంకరం తండా ఉపసర్పంచ్ గా బోడ చంద, పుల్లయ్య బోడు తండా ఉపసర్పంచ్ గా తేజావత్ వాల్య, గొల్లభామ తండా ఉపసర్పంచ్ గా భూక్య నీలలను ఎన్నుకున్నారు. కోనాపురం, లింగగిరి, తిమ్మరాయిని పహాడ్ మూడు గ్రామాలలో ఉప సర్పంచ్ లను ఎన్నుకోవాల్సి ఉంది. పోటీ ఎక్కువగా ఉండడంవల్ల ఉపసర్పంచ్ ఎన్నికలు వాయిదా పడ్డాయి.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ

● ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

**పర్వతగిరి, డిసెంబర్ 18 (జనంసాక్షి) :** పర్వతగిరి మండల కేంద్రములోని అల్లురి సీతరామరాజు కాలనికి చెందిన జోగు ముత్తమ్మ (65) మరణించగా మృతురాలి కుమారుడు స్వామిని స్థానిక సర్పంచ్ చీదురు శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు కలిసి పరమార్శించి ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకలకు ఆహ్వానం

**పరకాల, డిసెంబర్ 18 (జనం సాక్షి):** పరకాల మున్సిపల్ పరిధి లోని సి ఎస్ ఐ, 13వ, వార్డ్ లోని రోమన్ క్యాథలిక్ చర్చి లో ఈనెల 25న జరిగే క్రిస్మస్ వేడుకలకు హాజరుకావాలని గురువారం రోజున పరకాల మున్సిపల్ కమిషనర్ ను నిర్వాహకులు ఆహ్వానించారు. వేడుకలకు కావలసిన వసతులను కల్పించాలని కోరుతూ ఆహ్వాన పత్రం అందజేసిన సి ఎస్ ఐ చర్చి సెక్రెటరీ బొచ్చు అశోక్ , శ్రీధర్, ఒంటేరు శ్రావణ్ కుమార్, దుప్పటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచులు



**ఆత్మకూర్, డిసెంబర్ 18 (జనంసాక్షి):** గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పాలన అందించి పేరు తెచ్చుకోవాలి. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాయి. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సర్పంచులు.హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నడి కూడ,ఆత్మకూర్, పరకాల మండలాలకు చెందిన నూతన సర్పంచులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ,విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచ్ లు ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దుర్గంపేట గ్రామ సర్పంచ్ దాసి శ్రీకాంత్, వార్డ్ మెంబర్లు, వెంకటాపురం గ్రామ సర్పంచ్ పంచగిరి రాజు, వార్డు సభ్యులు, రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ పెండ్లి లక్ష్మీరాజు, వార్డు సభ్యులు, రాయపర్తి గ్రామ సర్పంచ్ తంగేళ్ల రాజా జగత్ ప్రసాద్, వార్డు సభ్యులు సర్వాపురం గ్రామ సర్పంచ్ భోగి శ్రీలత, వార్డు సభ్యులు, అగ్రంపాడు గ్రామ సర్పంచ్ గంగుల మహేందర్, వార్డు సభ్యులు, అక్కంపేట గ్రామ సర్పంచ్ ముద్ధం సాంబయ్య, వార్డు సభ్యులు, గూడెప్పాడు గ్రామ సర్పంచ్ పరికి రమేష్, వార్డు సభ్యులు, పైడిపల్లి గ్రామ సర్పంచ్ బొచ్చు రమేష్, వార్డు సభ్యులు, వెంకటాపురం గ్రామ సర్పంచ్ దుగ్యాల రాజేశ్వరరావు, వార్డు సభ్యులు వేల్లంపల్లి గ్రామ సర్పంచ్ మచ్చ మహేందర్, వార్డు సభ్యులు, పోచారం గ్రామ సర్పంచ్ పెంతల మధుకర్, వార్డు సభ్యులు, పెద్దాపురం గ్రామ సర్పంచ్ ఎలుకటి రవి, వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## నాకేం తెల్వద్.. నన్నేం అడక్కండి

కెనరా బ్యాంక్ మేనేజర్ వింత సమాధానాలు




**గోవిందరావుపేట (జనంసాక్షి) :** ఏ సబ్జెక్టు అడిగిన తనకు తెలియదంటూ చెప్పడం పరిపాటిగా పసర బ్రాంచ్ కెనరా బ్యాంక్ మేనేజర్‌కు దక్కింది. లోన్ల విషయం కానీ, గోల్డ్ అప్రైజర్ విషయం కానీ, బి సి ల విషయం గాని తనకేమీ తెలియదని కెనరా బ్యాంక్ మేనేజర్ సమాధానం ఇస్తున్నాడని పలువురు ఖాతాదారులు వాపోయారు. కెనరా బ్యాంకు రాజుపేట బ్రాంచ్ ఆధ్వర్యంలో గోల్డ్ రుణాల కుంభకోణం జరగగా గోల్డ్ అప్రైజర్ ను ఒక్కరే ఉంటారా మార్చవచ్చా అనే విషయం అడగగా తనకేమీ తెలియదని అది థర్డ్ పార్టీ సబ్జెక్ట్ అని దాటవేశారు. అదేవిధంగా కెనరా బ్యాంకు పరిధిలో పలు గ్రామాలలో చేస్తున్న బీసీల వివరాలు తెలియాలని తెలుపగా తనకేమి తెలియదని ఈరోజు మెయిల్ పెడితే మరో రెండు రోజులు సమాధానం వస్తుందని పాత్రికేయులు చెప్పడం మేనేజర్ స్థాయి ఏంటో అర్థం అయిదని స్థానిక ఖాతాదారులు అభిప్రాయపడుతున్నారు. కొత్త లోన్ ఇవ్వాలన్న ఇవ్వడంలేదని చెప్తున్నారని పలువురు మహిళా సంఘాల సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై లోతుగా విచారణ చేయగా సదర్ మేనేజరు కేవలం రెండు నెలలు మాత్రమే ఇక్కడ వర్క్ చేస్తారని తర్వాత కొత్త మేనేజర్ వస్తారని తెలుపుతున్నారు. మరో రెండు నెలల వరకు ఖాతాదారులకు ఇలాంటి ఇబ్బందులు తప్పవని అంటున్నారు. ఈ విషయంలో బ్యాంకు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఖాతాదారుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



**కాటారం డిసెంబర్ 18 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని చల్లపల్లి క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అందులో కొండపేట గ్రామానికి సంబంధించిన రాఘవ మంతెన గణేష్ బైక్ పై కొండం పేట గ్రామం నుండి వస్తుండగా కాటారం నుండి వస్తున్న బొలెరో వాహనం బైకును ఢీకొనగా ఇద్దరు ప్రాణాప్రాయ స్థితిలో ఉన్నారు. 108 వాహనం వీరిని ఆసుపత్రికి తరలించారు .

## చికిత్స పొందుతున్న మరొక చిన్నారి మృతి

**మరిపెడ డిసెంబర్ 18 (జనంసాక్షి) :** మరిపెడ మండలంలో గిరిపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఇటుకుల గడ్డ తండా లో అంగన్వాడి కేంద్రం లో గత నెల 14న అదే తండాకు చెందిన రవీందర్ రేణుక ల కుమార్తె చైత్ర బుక్య సురేష్ నీల దంపతుల కుమార్తె నిత్య ఇటుకుల గడ్డ తండా అంగన్వాడి కేంద్రానికి వచ్చి ఆహారం తిన్న తర్వాత అస్వస్థత కు గురై చికిత్స పొందుతూ గత నెల 29న రవీందర్ రేణుకల కుమార్తె



చైత్ర 15 రోజులకు మరణించగా నిత్య గురువారం డిసెంబర్ 18 న చికిత్స పొందుతూ మరణించింది అని కుటుంబ సభ్యులు తెలిపారు ఇదే సంఘటనలో ముందుగా ఒక చిన్నారి మృతి చెందగా నిత్య ప్రాణాలతో కొట్టుమిట్టాడుతూ పలు ఆస్పత్రులు మార్చి మార్చి తిప్పుతూ వైద్యం కోసం ఎంత డబ్బు ఖర్చు చేసిన మా యొక్క కుమార్తె తిరిగి రాని లోకానికి వెళ్లిందని తల్లిదండ్రులు విలపిస్తూ తెలిపారు ఇరువురు చిన్నారుల తల్లిదండ్రుల ఆర్తనాధాలతో తండా మొత్తం విషాదం నింపుకుందని ఒక చిన్నారి మరణాన్ని మరవకముందే మరొక చిన్నారి మరణాన్ని విని తట్టుకో లేకుండా పోతున్నామని విలపిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నామని తండావాసులు అన్నారు.